సచిత్ర - సాహిత్య ('e')పత్రిక

గౌరవ సలహాదారులు :
ఎస్. వీరయ్య
డా॥ నలిమెల భాస్కర్
డా॥ యాకూబ్
డా॥ ఎస్. రఘు
కె. ఆనందాచారి

# కిటికి

నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్
www.navatelanganabooks.com
Available @ amazon & Flipkart

సంపాదక వర్గం :
జి. విజయరావు (ప్రధాన సంపాదకులు, నవతెలంగాణ పబ్లిషింగ్‌హౌస్)
కె. చంద్రమోహన్ (ఎడిటర్, కిటికి)
తంగిరాల చక్రవర్తి (వర్కింగ్ ఎడిటర్, కిటికి)
కె. సంగీత (వెబ్ ఎడిషన్ ఇన్‌ఛార్జి, కిటికి)

సెప్టెంబర్ - అక్టోబర్ -2020
బులిటెన్-నెం. 1



## పుస్తకం ఓ జ్ఞాననేత్రం

ప్రపంచ ప్రజల్లో అంతర్జాతీయ భావన పాదు చేసేది పుస్తకం మాత్రమే. విల్ పవర్‌ను స్కిల్ పవర్‌గా మార్చేది పుస్తకమే.

***"మనం ఎప్పుడూ గుర్తుండి పోవాలంటే చదవదగిన పుస్తకాలు రాయాలి. లేదా రాయదగిన పనులు చేయాలి"*** అంటాడు బెంచిమెన్ ఫ్రాంక్లిన్.

***"ప్రజలందరికీ అన్ని వయసుల వారికీ పుస్తకం గొప్ప నేస్తం. కఠినంగా వున్న దాన్ని సరళంగాను, సరళంగా ఉన్నదాన్ని అలవాటుగానూ; అలవాటుగా వున్నదాన్ని ఆహ్లాదంగానూ తయారు చేసుకో"*** – అంటారు ప్రముఖ రష్యన్ నాటక ప్రయోక్త స్టాన్ స్లావిస్కీ. ఈ పని చేసేది ఒక్క పుస్తకమే.

గూగుల్ సెర్చిలు, టిట్టర్, ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రాం ఇలా ఎన్నో రకాలుగా శాస్త్ర, సాంకేతిక, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాగా... జనాన్ని ప్రభావితం చేస్తోంది. అయినా ఓ మంచి పుస్తకం – విశ్వ ప్రపంచాన్ని ఊపేస్తోంది.

పాలకుల్ని వణికించే ***"పుస్తకం"*** ఎన్నో నిర్బంధాలు చవిచూసింది. నిషేధించిన ప్రతి పుస్తకంలోనూ ప్రపంచానికి కావలసిన విజ్ఞానం ఏదో వుంటుందంటారు – ఎమర్సెన్.

***"జ్ఞానవంతుడు తాను తెలుసుకున్న విషయాలను ఇతరులకు చెప్పకపోతే మూర్ఖుడవుతాడు"*** అంటాడు సోక్రటీస్.

ఆ పనే ఇప్పుడు "కిటికి" (బులిటెన్) చేస్తోంది. దేశంలోని ముఖ్య భాషల్లో గల మంచి పుస్తకాలు – వివరాలు మీ ముందుకు తెస్తుంది.

ఆదరించండి... ప్రోత్సహించండి....

మీ
ఎడిటర్

## Book అంటే?



**చ**రిత్ర పుస్తకం శిలా శాసనాలు, గోడలు, గుహలు, తాటాకు పత్రాలు – చెక్క బల్లలు – రాగి, తోలు – బట్ట, కాగితం... దాటి 'ఈ' బుక్స్ స్థాయికి 2020 చేరింది. గూటెన్ బర్గ్ 1450లో అచ్చు యంత్రము కనిపెట్టాడు. కాక్స్‌టన్ దానికి ప్రాచుర్యం కల్పించాడు. సోక్రటీస్ – ప్లేటో – అరిస్టాటిల్‌ల ఆలోచనలు ప్రపంచ గతిని మార్చివేశాయి.

షేక్స్‌పియర్, మిల్టన్, డికెన్స్, గోర్కీ – రచనలు సాహిత్య ప్రపంచాన్ని కదిలించాయి.

రూసో రచనలు ఫ్రెంచి విప్లవానికి మాతృకైనాయి.

మార్క్స్ – ఎంగెల్స్ రచనలు 20వ శతాబ్దాన్ని ఎంతో ప్రభావితం చేశాయి.


గ్రీక్ ప్రజల స్వతంత్రం కోసం నాటి స్వాతంత్ర్య పోరాటంలో "బైరన్" కవి 1821 – పాల్గొన్నాడు.

స్పెయిన్ యుద్ధంలో రాల్ఫ్ ఫాక్స్; క్రిస్టోఫర్ కాడ్వెలు పాల్గొన్నారు.

ఇలా ఎన్నో అంశాల్ని మరల.. మరల మననం చేసుకొందాం :

ఈ మాసం వెలువడ్డ కొత్త పుస్తకాల్ని, కొత్త అంశాల్ని నిరంతరం తెలుసుకొని పరిచయం చేసుకుందాం.

మీరూ రాయండి...




## తెలంగాణ భాషా సాహిత్య వికాసం (వ్యాస సంకలనం)

**పేజీలు : 256 ; వెల : ₹ 140/-**


ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్,** ఎమ్.హెచ్. భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, హైదరాబాద్-500020. ఫోన్: 9490099378

**దా**దాపు 44 మంది పరిశోధక విద్యార్థులు - అధ్యాపకులు - కొందరు రచయితలు రాసిన ఈ వ్యాసాలు భాషా వికాసం - అభివృద్ధికి దోహదం చేస్తాయి. ఈ పుస్తకానికి సంపాదకులుగా శ్రీ కె. ఆనందాచారి వ్యవహరించారు.

---

## "తెలుగెత్తి జైకొట్టు"

### (శతాధిక తెలుగు సాహితీవేత్తల జీవితం - సాహిత్యం)




**పేజీలు : 800 ; వెల : ₹ 800/-**

ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్,** ఫోన్: 9490099378

**న**న్నెచోడుడు నుండి ఎర్ర ఉపాళి దాకా దాదాపు 135 మంది కవులు - రచయితల గురించి పరిశోధక విద్యార్థులు - కవులు - రచయితలు రాసిన వ్యాస సంకలనం ఇది. వేమన, మొల్ల, వీరబ్రహ్మం, శేషప్ప కవి, దున్న ఇద్దాసు - కందుకూరి, గురజాడ, గిడుగు, చందాల కేశవదాసు, బద్దిరాజు సోదరులు - పోతన - శ్రీనాథుడు - బద్దెన భీమకవి, పాల్కురికి సోమనాథుడు, భాగ్యరెడ్డివర్మ, గంగుల శాయిరెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి, రాయప్రోలు సుబ్బారావు, జాషువా, ధర్మన్న, మొహియుద్దీన్, సుద్దాల హన్మంతు - శ్రీశ్రీ - కాళోజి, విద్వాన్ విశ్వం, చా.సో., పి.శ్రీదేవి, హీరాలాల్ మోరియా, ఆరుద్ర, బుచ్చిబాబు, రావూరి భరద్వాజ, జ్ఞానానంద కవి లాంటి వారి సాహిత్యం - జీవితం, అద్భుతంగా అక్షరబద్ధం చేసిన విశిష్ట గ్రంథం ఇది.

---




## "నీటి నీడ" (కథా సంకలనం)

రచయిత : **కూర చిదంబరం**

**పేజీలు : 166 ; వెల : ₹ 150/-**


ప్రతులకు : **సౌమిత్రి ప్రచురణలు**

6-1-118/19, పద్మారావు నగర్, సికింద్రాబాద్-500025. సెల్ : 8639338675

**తె**లంగాణ రాష్ట్రంలో తొలి తరం చార్టెడ్ ఎకౌంటెంట్స్‌లో ఒకరైన కవి, రచయిత శ్రీ కూర చిదంబరం "కలం" నుండి జాలువారిన కథల సంకలనమే "నీటి - నీడ". "అనుభూతి కేంద్రంగా వస్తు శిల్ప తేజోవలయం" అంటూ ప్రముఖ కథకులు, విమర్శకులు శ్రీ విహారి చక్కటి ముందుమాట రాశారు. సినీ కవి భువనచంద్ర ; కవి, విమర్శకులు సుధామ గారల చక్కటి అభిప్రాయాలు ఈ కథా సంకలనానికి ఎంతో నిండుతనం అందించాయి. మానవీయ భావనలకు ప్రోది కల్పిస్తూ సాగాయి ఈ కథలు.

---

## తెలంగాణ రుబాయిలు




రచయిత : **ఏనుగు నరసింహారెడ్డి**

**పేజీలు : 300 ; వెల : ₹ 200/-**

ప్రతులకు : నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ (అన్ని పుస్తక కేంద్రాల్లో);

పాలపిట్ట బుక్స్, ఫోన్ : 8978869183

**మ**లి దశ తెలంగాణ ఉద్యమంలో ప్రజా గొంతును రుబాయి ప్రక్రియల్లో అద్భుతంగా రాసారు కవి శ్రీ ఏనుగు నరసింహారెడ్డి ఆ రోజుల్లో ఆంధ్రప్రభలో ఇవి ధారావాహికంగా వెలువడ్డాయి. జనామోదం పొందాయి. "తెలుగు కవి ఆత్మ పలికిన రుబాయిలు" అంటూ పెన్నా శివరామకృష్ణ చక్కటి విలువైన ముందుమాట రాశారు. గుడిపాటికి అంకితం చేశారు ఈ గ్రంథాన్ని. రుబాయిలో నాలుగు పాదాలు ఒకే భావాన్ని వ్యక్తం చేయాలి. నిర్దిష్టమైన ఛందస్సులో 1, 2, 4 పాదాలలో రదీఫ్, 3వ పాదంలో కాఫియాలను పాటిస్తూ ఒకే భావాన్ని చమత్కారంగా రాయాలి. మచ్చుకు ఒక రుబాయి చూద్దాం.

***"పెడతానంటే ఆశ పుడ్తది - కొడతానంటే బుగులు పుడ్తది - ఎంత చిన్నది జీవి గమనం - పొగడ్తంటే మనసు పుడ్తది!"***

ఇలాంటి వెన్నో దాదాపు 536 రుబాయిలు. మీరూ తప్పక చదవండి....



# "86 వసంతాల తెలుగు సినిమా"

రచన : **డా॥ కె. ధర్మారావు**

**పేజీలు : 484 ; వెల : & 500/- ; 30**

ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్,**

& నవచేతన బుక్‌హౌస్-విశాలాంధ్ర, నవోదయ, ఠాగూర్ పబ్లిషింగ్‌హౌస్.

ఫోన్ : 9392237482 , 9490099378.

**సూ**పర్ స్టార్ కృష్ణ – విజయనిర్మల దంపతులకు ధర్మారావుగారు ఈ గ్రంథాన్ని అంకితం చేశారు. ఈ పుస్తకంలో సినిమా పరిణామం 1932 నుండి 2018 దాకా విపులంగా సచిత్రాలతో రాశారు. అలనాటి కథానాయకులు, నటులు, కథానాయికలు, దర్శకులు, సంగీత దర్శకులు, నేపథ్య గాయనీ గాయకులు. కథా – మాటల రచయితలు, గేయ రచయితలు, ఛాయాగ్రాహకులు, కళా, నృత్య దర్శకులు, స్టంట్ మాస్టర్స్, మేకప్ ఆర్టిస్టులు, డబ్బింగ్ – ఎడిటర్స్ 1932 నుండి 2018 దాకా విడుదలైన చిత్రాలు (వరస క్రమంగా) ఈ పుస్తకంలో విపులంగా రాశారు.

నంది, పద్మ అవార్డులు.. ప్రత్యేక ఛాయాచిత్రాలు ఈ పుస్తకానికి నిండుతనం తెచ్చాయి.

మూకీ యుగంతో కలిసి శతాధిక వసంతాల (105 సం॥లు) భారతీయ సినిమాను ఆబాల గోపాలం ఆదరిస్తారు – అభిమానిస్తారు – ఆరాధిస్తారు.

దాదాపు 14 సం॥ల అవిరళ కృషితో ఎంతో విలువైన సమాచారంతో ధర్మారావు ఈ పుస్తకం పాఠకుల ముందు ఉంచారు.

రావి కొండలరావు, వినాయకరావు, సంజయ్ కిషోర్, అక్కినేని, రమేష్‌బాబు, పసుపులేటి రామారావు, బరాగో, డా॥ మిక్కిలినేని లాంటి వారలు "సినిమా" చరిత్రలపై పుస్తకాలు రాశారు. వాటికి భిన్నంగా సమగ్రంగా ఈ పుస్తకం పాఠకుల ముందుంచారు ధర్మారావు.


లూమియర్ సోదరులు (1895) మొట్టమొదటగా మూకీల సినిమా సృష్టికర్తలంటారు ప్రపంచంలో.

భారతదేశంలో ఆర్.జి. టార్నే "భక్త పుండరీక" 1912 – మే 18 నిర్మించి విడుదల చేశాడు. ఇదే తొలి భారతీయ చిత్రం. (ముంబైలో) ఆర్దే షిర్ ఎం. ఇరానీ "ఆలం ఆరా" తొలి టాకీ తీశారు. దీన్ని ప్రోత్సహించింది టార్నే. ఫాల్కే "రాజా హరిశ్చంద్ర" 1913–మే 3 విడుదల చేశారు. 1921లో "భీష్మ ప్రతిజ్ఞ" తొలి తెలుగు మూకీ చిత్రం. రఘుపతి వెంకయ్య దీన్ని నిర్మించారు. 1931లో హెచ్.ఎం. రెడ్డి దర్శకత్వంలో "భక్త ప్రహ్లాద" నిర్మించారు. 1941లో కన్నాంబ పలు చిత్రాలు తీశారు. 1944 ఘంటసాల బలరామయ్య "సీతారామ జననం" ఎ.ఎన్.ఆర్.తో తీశారు. 14949 ఎన్.టి.ఆర్. "మన దేశం" ద్వారా వెండితెరకు పరిచయమయ్యారు. అక్కడ నుండి "మహానటి – భరత్ అను నేను – రంగస్థలం" చిత్రాలు 2018 దాకా విపులంగా రాశారు ఈ పుస్తకంలో. తొలి తరం రంగస్థల నటుల పరిచయాలు ఎంతో పరిశోధనాత్మకంగా ఉన్నాయి.

# అలనాటి క్లాసిక్స్ పరిచయం



ఎలెక్స్ హేలీ




ఏడు తరాలు

**అ**లెక్స్ హేలీ "రూట్స్" (ఏడు తరాలు) అమెరికా బానిస వ్యవస్థకు అద్దం పట్టే "రూట్స్" నవల. తెలుగులో సహవాసి అనువదించారు. ఆఫ్రికా యువకుణ్ణి అమెరికా వాసులు (కుంటాను) కిడ్నాప్ చేసి... బానిసల వేలంపాటలో అమ్మడం... కుంటా మరో బానిస స్త్రీ 'బెల్'ను పెళ్ళాడటం... వారికి కూతురు పుట్టడం. అమెకు "కిజ్జీ" పేరు పెడతారు. "కిజ్జీ"ని బానిస యజమానులు దూర ప్రాంతం చేరుస్తారు. కిజ్జీ శ్వేత జాతీయుడికి ఉంపుడుగత్తెగా మారుతుంది. కొడుకు (జార్జ్)ను కంటుంది. జార్జ్ పెద్దవాడై కోళ్ళ పందాలు ఆడుతూ – కోళ్ళ జార్జ్‌గా మారతాడు. ఇతనికి "టామ్" అనే కొడుకు పుడతాడు. టామ్ పెరిగే కాలంలోనే అబ్రహాం లింకన్ అమెరికా అధ్యక్షుడవుతాడు. బానిస సమాజం రద్దు చేస్తాడు లింకన్. టామ్ కూడా స్వేచ్ఛ పొందుతాడు. టామ్ వడ్రంగిగా జీవిస్తాడు. 8 మంది పిల్లల్ని కంటాడు. వారిలో ఒక కూతురు సింథియా – ఈమె కూతురు బెర్తా... ఈమె కొడుకే ఈ నవల రచయిత అలెక్స్ హేలీ... ఈ హేలీ తన మూలాలు తెలుసుకోవడం కోసం ఆఫ్రికా వెళతాడు. తన తాత ముత్తాతల్ని తెలుసుకుంటాడు. "కుంటా" జీవితం నుండి తన కథను కథీకరించుకొనడమే ఈ అద్భుత నవల.

**- తంగిరాల చక్రవర్తి**

**ఫోన్ : 9393804472**

**ఈ పుస్తకం లభించు చోటు :**

ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్,**

ఫోన్: 9490099378

## ఇతర ప్రచురణలు – పుస్తకాలు

### పాల్కురికి సోమనాథుని కవితా ప్రాభవం



రచన : **డా॥ పులిగడ్డ విజయలక్ష్మి**

**పేజీలు : 132 ; వెల : & అమూల్యం**

ప్రతులకు : **9989063761**

తెలుగు / కన్నడ / సంస్కృతాలలో దాదాపు 30కి పైగా (పుస్తకాలు) గ్రంథాలు వెలువరించిన పాల్కురికి సోమన కవితా ప్రాభవంపై చక్కటి విశ్లేషణాత్మక గ్రంథం రాశారు డా॥ పులిగడ్డ విజయలక్ష్మి. జాను తెలుగును, ద్విపదను తీసుకుని సామాన్య జనులకు సాహిత్యాన్ని చేరువ చేయడానికి తొలి ప్రయత్నం చేసిన సాహసిగా పాల్కురికి సోమనను పేర్కొనడం; జీవిత చరిత్ర రచనలకు బీజం వేసిన వానిగా, ద్విపను తెలుగు వారికి దగ్గర చేసిన వ్యక్తిగా రచయిత్రి చక్కగా రాశారు. అల్పాక్షరములతో అనల్పార్థ రచన చేస్తానని ప్రతిజ్ఞ చేసిన పాల్కురికి... తన తరువాత తరం – తిక్కన లాంటి వారికి మార్గదర్శకుడయ్యాడు. వ్యాకరణ, ఛందశ్శాస్త్ర, అలంకార శాస్త్రాదులలో, హఠయోగ, నేత్ర వైద్య, విష వైద్య, రసవాద విజ్ఞానంలో, భరతనాట్యం, సంగీతాది కళలలో; జ్యోతిష్యాది వేదాంగాలలో పాల్కురికి సోమనాథుని ప్రావీణ్యం అపారం అంటూ చిన్న పుస్తకంలో ఎన్నో అంశాల్ని విజయలక్ష్మి చక్కగా విపులీకరించారు.

### భారతదేశంలో ప్రధాన భాషలు : 22

**అవి** : 1. అస్సామి 2. బెంగాలీ 3. డోగ్రి 4. ఇంగ్లీషు 5. గుజరాతి 6. హిందీ 7. కన్నడ 8. కాశ్మీరి 9. కొంకణి 10. మైథిలీ 11. మలయాళం 12. మణిపురి 13. మరాఠీ 14. నేపాలీ 15. ఒరియా 16. పంజాబి 17. రాజస్థాని 18. సంస్కృతం 19. సింధీ 20. తమిళం 21. తెలుగు 22. ఉర్దూ.

### Book!!

Book **అంటే:**

**Built in Orderly Organised Knowledge**

క్రీ.శ. 1041 – చైనాలో బిషెంగ్ మొదటి ముద్రణాలయాన్ని స్థాపించాడు.

క్రీ.శ. 1377 – కొరియాలో డైనాస్టీ స్థాపించిన ముద్రణాశాల ప్రపంచంలో రెండవది.

క్రీ.శ. 1456 జర్మనీలో గూటెన్‌బర్గ్ అచ్చు యంత్రాన్ని కనుగొన్నాడు.

క్రీ.శ. 1459లో బైబిల్ ముద్రణ జరిగింది.


క్రీ.శ. 1556లో కేరళలో ముద్రణ ఆరంభం.

### 'e' పేజీకి మీరూ రాయవచ్చు!

**మీరు** చదివిన మంచి పుస్తకం – ఆ పుస్తక పబ్లిషర్ – పేజీలు – ప్రైస్ (వెల), లభించు చోటు తెలుపుతూ రాయండి. కాంపిటేటివ్ బుక్స్ వివరాలు రాయండి. అలాగే రాబోయే తరం రచయితలకు, కవులకు, విమర్శకులకు – పెద్దలకు, పిల్లలకు, పిల్లల తల్లిదండ్రులకు, వివిధ వ్యాధులతో బాధపడే రోగులకు, కొత్త దంపతులకు, ఇలా పలు వర్గాలు గల ప్రజలకు ఏయే పుస్తకాలు (మంచివి – తప్పనిసరిగా చదవాల్సినవి క్లుప్తంగా 'e' పేజీకి వివరాలు తెలుపుతూ రాయండి. వ్యాసంతో పాటు మీ ఫోటో – చిరునామా – వాట్సప్ నెంబర్ (ఫోన్) తెలపండి.

**మా చిరునామా :** 'e' పేజీ – కిటికి, నవతెలంగాణ పబ్లిషింగ్‌హౌస్
ఎమ్.హెచ్. భవన్, ప్లాట్ నెం. 21/1, ఇండస్ట్రియల్ ఏరియా
అజామాబాద్, హైదరాబాద్–500020.

ఫోన్ : ............................ ............................
వాట్సప్ : ............................ ............................
**e.mail** : ............................ ............................








పేజీలు: 175; వెల: ₹ 272/- పేజీలు: 120; వెల: ₹

# కొత్తదారులు



రచయిత : **కె.బి. గోపాలం**


ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్,** ఫోన్: 9490099378

**కొం**తమంది మనుషులు కొత్త దారులను వెతుకుతూ కొత్త ప్రదేశాలకు చేరుకుంటారు. వారి వెంట మరెవరైనా నడిస్తే అక్కడ దారి ఏర్పడుతుంది. 1969లో తొట్ట తొలిగా చంద్రమండలం మీద పాదం మోపిన అణు శాస్త్రవేత్త నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్. అతని జీవితాన్ని సచిత్రాలతో మనకు విజ్ఞానదాయకంగా అందించారు కె.బి. గోపాలం.

**మ**న కాలపు గొప్ప వైజ్ఞానికుడు స్టీఫెన్ హాకింగ్. 76 సం॥ల వయస్సుకే బ్లాక్ హోల్ డైనమిక్స్ ఆవిష్కరణ లాంటి ఎన్నో విజ్ఞాన శాస్త్ర విషయాల్ని విశ్వ ప్రపంచానికి అందించిన మహనీయుడు హాకింగ్. 13 గౌరవ డాక్టరేట్లు అందుకున్న హాకింగ్ మై బ్రీఫ్ హిస్టరీ, ద గ్రాండ్ డిజైన్ లాంటి అద్భుత పుస్తకాలు రాశారు. ఎన్నో సైన్స్ అంశాల్ని మానవాళికి అందించిన హాకింగ్ జీవిత చరిత్రను కొత్తదారులు సిరీస్‌లో అందించిన కె.బి. గోపాలం అభినందనీయులు.

---

# "తెలంగాణ సాహిత్య వికాసం" (1900-1940)




రచయిత : **కె. శ్రీనివాస్**

**పేజీలు : 534 ; వెల : ₹ 500/-**

ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్,** ఫోన్: 9490099378.

నవచేతన, నవోదయ, విశాలాంధ్ర, ప్రజాశక్తి

**ర**చయిత ఈ గ్రంథాన్ని తన తొలి గురువులు, తల్లిదండ్రులైన రంగనాయకమ్మ కండ్లకుంట అళహసింగరాచార్యులకు అంకితం చేశారు. కె. శ్రీనివాస్ సుప్రసిద్ధ పత్రికా సంపాదకులు (ఆంధ్రజ్యోతి).

రెండు ప్రపంచ యుద్ధాల మధ్య తెలుగు సాహిత్యం అంశంపై తెలుగు విశ్వవిద్యాలయం నుండి పిహెచ్‌డి పట్టా పొందిన ఈ గ్రంథం విద్యార్థులకు – చరిత్ర, సాహిత్య అధ్యయనవాదులకు – పాత్రికేయులకు ఎంతో ప్రయోజనకర ప్రామాణిక గ్రంథం. సంభాషణ; కొత్త వంతెన, అనేక సందర్భాలు; జూన్ 2 అనే పుస్తకాలు వెలువరించారు కె. శ్రీనివాస్. వరస దుర్భిక్షాలు – ప్రపంచ బ్యాంకు పెత్తనం – వ్యవసాయ సంక్షోభం – రాష్ట్రాన్ని కల్లోలపరిచాయి. ఆత్మహత్యలు – ఆకలి చావులు – నిర్బంధాలు తెలంగాణ పల్లెను బాధించాయి.


తెలంగాణ ప్రాథమికాంశాలు / హైదరాబాద్ రాజ్యం – ఆధునిక తెలంగాణ – తొలి అడుగులు – సమకాలీన బ్రిటిష్ ఆంధ్ర / వికాసోద్యమాలు : సాహిత్యం / ఆత్మాభిమాన ప్రకటన – గోలకొండ కవుల సంచిక – వికాసం నుండి విజృంభణ అనే ఏడు అధ్యాయాలతో గొప్ప పరిశోధనా గ్రంథం ఇది. కాకతీయుల నుంచి కుతుబ్‌షాహీల దాకా; ప్రథమ భారత సమరంలో హైదరాబాద్, సంస్థానాలు, జాగీరులు .... ప్రథమ వైతాళికులు... సాహిత్య సంస్థలు – హైదరాబాద్ రాజ్య రాజకీయాలు పత్రికలు – గ్రంథాలయోద్యమాలు. 1940 నాటి సాహిత్యకారుల కృషి... వికాసం – విజృంభణ దాకా చూడగలం.

---

**30% డిస్కౌంట్ కావాలా?**

*నవతెలంగాణ పుస్తక మిత్రలో చేరండి!*
*సంవత్సరానికి ఐదు వేలకి పైగా లాభం పొందండి!*
*వివరాలకు ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయండి!*

***ఫోన్ : 9490099373/378***




Fb Page : navatelanganapublishinghouse
website : www.navatelanganabooks.com

# 2020 నవ తెలంగాణ నూతన ప్రచురణలు

## మీరు చూశారా! వెంటనే ఆర్డర్ పెట్టండి!!

## మీ నిరంతర జ్ఞాన విజ్ఞానాభివృద్ధికి "నవ తెలంగాణ" బుక్స్ నిత్య సోపతులు

| వ. నెం. | పుస్తకం పేరు | రచయిత | వెల | ఐఎస్‌బిఎన్ |
|---|---|---|---|---|
| 1. | నేనొక నదిని - నా పేరు తీస్తా | తీస్తా సెతల్వాద్ | 225/- | 978-93-87858-44-2 |
| 2. | సైన్స్ వెలుగులు (నాటి నుండి నేటి వరకు) | కె.బి. గోపాలం | 350/- | 978-93-87858-52-7 |
| 3. | అల్బర్ట్ ఐన్‌స్టీన్ | కె.బి. గోపాలం | 80/- | 978-93-87858-48-0 |
| 4. | చార్లీ చాప్లిన్ | కె.బి. గోపాలం | 100/- | 978-93-87858-50-3 |
| 5. | స్టీఫెన్ హాకింగ్ | కె.బి. గోపాలం | 120/- | 978-93-87858-49-7 |
| 6. | వేమన పద్యాలు (పారిస్ ప్రతి) క్రీ.శ. 1730 | డా॥ ఎన్. గోపి | 175/- | 978-93-87858-46-6 |
| 7. | మా"నవ" వాదం - జీవనాధారం | డా॥ దేవరాజు మహారాజు | 200/- | 978-93-87858-42-8 |
| 8. | ప్లాటో - అరిస్టాటిల్ | ఎ.ఎస్. బొగో మలోవ్ | 65/- | 978-93-87858-32-9 |
| 9. | ఫ్రెడరిక్ ఎంగెల్స్ | నండూరి ప్రసాదరావు | 50/- | 978-93-87858-51-0 |
| 10. | తాత్త్విక రంగంలో వర్గ పోరాటం | దేవి ప్రసాద్ జీవితం<br>అనువాదం : కొండూరి వీరయ్య | 80/- | 978-93-87858-45-9 |
| 11. | తెలుగు హిందీ జాతీయోద్యమ గీతాలు | డా॥ ఏనుగు నరసింహారెడ్డి | 275/- | 978-93-87858-47-3 |
| 12. | ఓ కుక్క ఆత్మకథ | రజనీ నరహళ్ళి | 150/- | 978-93-87858-35-0 |
| 13. | పక్కకి ఒత్తిగిలితే... | కె. శివారెడ్డి | 125/- | -- -- -- |
| 14. | తెలంగాణ దర్శిని | కె. చంద్రమోహన్,<br>తంగిరాల చక్రవర్తి | 150/- | 978-81-93661-85-7 |
| 15. | తెలుగెత్తి జైకొట్టు | కె. ఆనందాచారి | 800/- | 978-93-87858-43-5 |
| 16. | అక్షర బాటసారి సినారె | నవతెలంగాణ | 50/- | 128480 |
| 17. | తెలంగాణ భాషా సాహిత్య వికాసం | కె. ఆనందాచారి | 140/- | 135016 |
| 18. | వాల్మీకి చెప్పిన రామాయణ గాథ | కె.ఎల్. కాంతారావు | 60/- | -- -- -- |
| 19. | ఖగోళ శాస్త్రం - వినోదం - విజ్ఞానం | వి. కొమరోవ్ | 175/- | 978-93-87858-10-7 |
| 20. | ఉజ్వల ప్రస్థానం | జి. విజయ్ కుమార్ | 500/- | -- -- -- |
| 21. | లెనిన్ యాదిలో | కొండూరి వీరయ్య | 175/- | 978-93-87858-64-0 |
| 22. | INDIA : LIBERAL DEMOCRACY AND THE EXTREME RIGHT | Aijaz Ahmad | 125/- | 978-93-87858-65-7 |
| 23. | లెనిన్‌తో పది నెలలు | ఆల్బర్ట్ రీస్ విలియమ్స్ | 75/- | 978-93-87858-66-4 |

# నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్

హైదరాబాద్ - (బాగ్‌లింగంపల్లి - చిక్కడపల్లి - ఇ.సి.ఐ.ఎల్) - నల్గొండ - హన్మకొండ - ఖమ్మం - కరీంనగర్ - నిజామాబాద్, మహబూబ్‌నగర్

## పుస్తకమిత్ర

నెం.

నన్ను, మీరు ప్రారంభించిన "పుస్తకమిత్ర"లో సభ్యునిగా చేర్చుకోవాల్సిందిగా కోరుతున్నాను. అందుకుగాను సభ్యత్వ రుసుం రూ॥ **1000/-** చెల్లించగలను. ఈ పథకంలో మీరు సూచించిన నియమ నిబంధనలకు బద్ధుడనై వుంటాను.

పేరు : ..........................................

చిరునామా : ..........................................

..........................................

ప్రారంభ తేది : ..........................................

ఇ మెయిల్ : ..........................................

ఫోన్ : ..........................................

వాట్సప్ నెం : ..........................................

కె. చంద్రమోహన్
జనరల్ మేనేజర్
నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్

సభ్యుని సంతకం

## పుస్తకమిత్ర

జ్ఞాన యజ్ఞంలో భాగస్వాములు కండి -
గొప్ప పుస్తక ప్రియులైన మిమ్మల్ని చూసి "నవతెలంగాణ" గర్విస్తోంది!

ఇది అక్షర యజ్ఞం.
మాతృకృషిలో మీరు భాగస్వాములు కండి.

కవులు, రచయితలు ప్రచురించుకొనే పుస్తకాలు నేరుగా పాఠకుల వద్దకు చేర్చే సత్ సంకల్పంతో ఈ పథకం తీసుకొస్తున్నాం. జ్ఞాన తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కండి. ఈ మహత్తర అక్షర సాహిత్య యజ్ఞంలో పాలు పంచుకోండి. ఈ పథకంలో సభ్యులైన కవులు, రచయితల స్వీయ రచనల ప్రచురణకు, ప్రమోషన్‌కు సహాయపడతాము.

- మీరు 1000/- రూ.లు చెల్లించి "పుస్తకమిత్ర"లో సభ్యులుగా చేరవచ్చును.
- మీ కొనుగోళ్ళపై మా పుస్తక విక్రయ కేంద్రాలన్నింటిలోను మా ప్రచురణలపై - 30% ఇతర ప్రచురణలపై 20%. డిస్కౌంట్ లభిస్తుంది.
- మా సంస్థలు నవతెలంగాణ, ప్రజాశక్తి, లెఫ్ట్‌వర్డ్‌లతో పాటు సోల్ డిస్ట్రిబ్యూషన్ పుస్తకాలు అందిస్తాము.
- కొనుగోలు సందర్భంగా మీ సభ్యత్వ కార్డు చూపించాలి.
- డోర్‌డెలివరీ సదుపాయం కలదు. అందుకయ్యే కొరియర్ ఖర్చులు అదనం.
- "పుస్తకమిత్ర"లో చేరిన సహృదయ పాఠకులకు "పుస్తకమిత్ర" జ్ఞాపిక అందిస్తాము.
- మీరు "పుస్తకమిత్ర"లో 5 మందిని సభ్యులుగా చేర్పిస్తే మీకు మా నుండి ఓ ప్రోత్సాహక బహుమతి (రూ.200/- విలువైన పుస్తకాలు) లభిస్తుంది.

*fb page: navatelanganapublishinghouse*


## నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్

బ్రాంచీలు : హైదరాబాద్ - బాగ్‌లింగంపల్లి, చిక్కడపల్లి, ఇ.సి.ఐ.ఎల్, నల్గొండ, హన్మకొండ, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఫోన్ : **9490099373/378**


*Valid up to 5 years*

## కొత్త పుస్తకాలు ...

## New Arrivals ...





పేజీలు : 168 వెల : & 175/-





పేజీలు : 64 వెల : & 75/-




పేజీలు : 208 వెల : & 200/-





పేజీలు : 112 వెల : & 125/-




పేజీలు : 64 వెల : & 80/-




పేజీలు : 258 వెల : & 350/-





పేజీలు : 293 వెల : & 450/-




పేజీలు : 128 వెల : & 195/-



పేజీలు : 31 వెల : & 25/-




పేజీలు : 352 వెల : & 250/-

## మీకు తెలుసా? మీరు చదివారా?

మార్క్సిస్ట్ దృక్పథాన్ని తెలియజేస్తూ "భిక్షా పాత్ర" నవల రాశారు. ఇది 16 భాషల్లో అనువాదమైంది.

రచయిత : గవిని వెంకట కృష్ణారావు. *

కొడవటిగంటి కుటుంబరావు "బకాసురుని కథ" (1961); కాళీపట్నం రామారావు "యజ్ఞం" కథ (1964); రాపర్తి వెంకటరాజు "జలగ" నాటిక; చాసో "బొండుమల్లెలు" ; రావిశాస్త్రి "బల్ల చెక్క" ; సి.ఎస్. రావు "గుమ్మడి గింజలు"; తమ్మెట రఘోత్తమరెడ్డి "పనిమనిషి" లాంటివి మార్క్సు పెట్టుబడి గ్రంథాన్ని అర్థం చేస్తాయి.

## Book - Post

From :

**Navatelangana Publishing House**

M.H. Bhavan, 21/1, Azamabad,

Near RTC Kalyana Mantapam

Hyderabad-20

To :

......................................

......................................

......................................

......................................